KANCHARLA
# మనసులోమాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

| చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం |
|---|---|---|
| కర్నూలు | కడప | నెల్లూరు |

ఆదివారం 31 మే 2026 పేజీలు 16



### ఎన్నికల్లో ఓడించారన్న అక్కసుతోనే నిరుద్యోగ యువతపై

# గొడ్డలి పార్టీ కక్ష...!

- రాజకీయ దురుద్దేశంతోనే పారదర్శక డిఎస్సీపై అనవసర ఆరోపణలు
- వైసిపి తప్పుడు ప్రచారంపై రాష్ట్ర వ్యాప్తంగా యువత తిరుగుబాటు చేయాలి
- తిరుపతి రౌండ్ టేబుల్ సమావేశంలో శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- జగన్మోహన్ రెడ్డిని యువత తరిమికొట్టడం ఖాయం: ఎమ్మెల్సీ శ్రీకాంత్

తిరుపతి, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) : గత ఎన్నికల్లో 11కి పరిమితమైన గొడ్డలిపార్టీకి నిరుద్యోగ యువత తమను ఓడించారన్న అక్కసుతో వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డిఎస్సీపై తప్పుడు ఆరోపణలకు నిరసనగా తిరుపతి లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో "నిరుద్యోగ యువతపై గొడ్డలివేటు" పేరిట నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి దాదాపు వెయ్యి మందికి పైగా కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన టీచర్లు హాజరయ్యారు. సమావేశంలో శాప్ చైర్మన్ నాయుడు మాట్లాడుతూ... గొడ్డలిపార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారంపై డిఎస్సీలో ఎంపికైన టీచర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. అత్యంత పారదర్శకంగా నిర్వహించిన డిఎస్సీపై తప్పుడు ఆరోపణలు బాధ కలిగిస్తున్నాయి. పేద కుటుంబాల నుంచి కష్టపడి చదివి టీచర్ పోస్టులు సాధించిన యువతీయువకులు వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారంపై కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రాజకీయంగా కక్ష తీర్చుకోవాలంటే ప్రత్యర్థి పార్టీగా మాతో తలపడండి, యువత జీవితాలతో ఆడుకోవడం తగునా? 2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే డిఎస్సీ ద్వారా నిరుద్యోగ టీచర్లకు ఉద్యోగాలిస్తానని చెప్పిన జగన్ అయిదేళ్లపాటు ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీచేశారా? 2024లో మరో రెండునెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందనగా అసమగ్రంగా డిఎస్సీ ప్రకటించారు. దానివల్ల ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది.

**యువత జీవితాలతో చెలగాటం తగదు**

యువగళం పాదయాత్రలో తిరుపతిలో నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమంలో యువత కోరిక మేరకు డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీచేస్తామని, జాబ్ క్యాలెండర్ ఇస్తామని యువనేత లోకేష్ ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అత్యంత పారదర్శకంగా 150రోజుల్లో ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేసి 15,941మంది నిరుద్యోగ టీచర్లకు ..మిగతా 2లో




## సమాజానికి దిశానిర్దేశం చేసే టార్చిలైట్‌లా వార్తలు ఉండాలి..!

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, మనసులో మాట,మే 30,**
మీడియా అందించే ప్రతి వార్త సమాజానికి వెలుగు చూపే టార్చిలైట్‌లా ఉండాలని, ప్రజలను ఆలోచింపజేస్తూ సామాజిక మార్పుకు వారధిగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా గ్రామీణ విలేకరులకు సూచించారు.శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కడప జిల్లా గ్రామీణ విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల పునశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ కుమార్ అధ్యక్షత ..మిగతా 14లో



### గోవింద నామస్మరణతో

# మార్మోగిన తిరుపతి..

14

- వైభవంగా శ్రీ గోవిందరాజస్వామి రథోత్సవం
- భక్తి పారవశ్యంలో రథాన్ని లాగిన వేలాది మంది భక్తులు
- ఆత్మతత్వాన్ని చాటిన దివ్య రథయాత్ర



## వైయస్సార్ బూత్ లెవెల్ ఏజెంట్లు కు అవగాహన

6



5

### బైరెడ్డిపల్లి మండల పరిధిలో జరుగుతున్న

## భూకబ్జను అరికట్టాలి


# ఎన్నికల్లో ఓడించారన్న అక్కసుతోనే నిరుద్యోగ యువతపై గొడ్డలి పార్టీ కక్ష...!

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలిచ్చారు. డిఎస్సీని అడ్డుకునేందుకు వైసిపినేతలు సుప్రీం కోర్టు దాకా వెళ్లి 150 కేసులు వేయించారు. అటువంటి వైసిపి నేతలు డిఎస్సీపై అభాండాలు వేయడం సిగ్గుచేటు. ఒకవ్యక్తి చేసిన నిరాధార ఆరోపణలు పట్టుకొని రాద్ధాంతం చేస్తున్నారు, అతనిపై ఆరోజే కేసు నమోదు చేయడం జరిగింది. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు అమ్ముకున్నామని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ క్రీడాకారుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. క్రీడాకారులకు సర్టిఫికేట్లు ఇచ్చేది శాప్ చైర్మన్, మంత్రి లోకేష్, ప్రజాప్రతినిధులు కాదు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు స్పోర్ట్స్ అసోసియేషన్లు, పెడరేషన్లు సర్టిఫికేట్లు ఇస్తాయి. సంబంధిత సర్టిఫికేట్లు సరైనవా, కాదా అని ఆయా అసోసియేషన్ల ద్వారా ధృవీకరించుకున్నాక స్పోర్ట్స్ కోటాలో 427 పోస్టులు భర్తీచేయడం చేయడం జరిగింది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 3శాతం స్పోర్ట్స్ కోటాను అమలుచేస్తే దానిపై నిందలు వేయడం దారుణం. గ్రామ సచివాలయ రిక్రూట్ మెంట్ సమయంలో స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన 2వేల పోస్టులు ఎలా ఇచ్చారు, స్పోర్ట్స్ కోటా లిస్టు పబ్లిక్ డొమైన్ లో ఉంది, వైసిపి కూటమి ప్రభుత్వంలో ఎలా ఇచ్చామనే అంశాలపై ఎటువంటి విచారణకైనా మేం సిద్ధం.

**తప్పుడు ప్రచారంపై నిరుద్యోగ లోకం తిరగబడాలి**

ప్రతిభావంతమైన యువతపై వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారానికి గుండెమండుతోంది. ఇది కచ్చితంగా యువత ఆశలు, ఆకాంక్షలపై గొడ్డలిపోటే. బాబాయిని గొడ్డలితో వేసేసి చంద్రబాబునాయుడు గారి చేతిలో కత్తిపెట్టిన చందంగానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన క్రీడాకారులపై



తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. పింక్ డైమండ్ చంద్రబాబుగారి ఇంట్లో ఉందని గోబెల్స్ ప్రచారం చేశారు, వైసిపి అధికారంలో ఉన్న అయిదేళ్లలో అది ఎక్కడ ఉందో తేల్చకపోగా, అసలు పింక్ డైమండే లేదని చేతులెత్తులేశారు. వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారం 16వేలమంది డిఎస్సీ ప్రతిభావంతులు, లక్షలాది నిరుద్యోగ యువత కుటుంబాలపై దాడిగానే భావించాలి. తాజాగా యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీకోసం వెలువడిన నోటిఫికేషన్ ను అడ్డుకునేందుకు కుట్ర పన్నుతున్నారు. కోర్టులో కేసులువేసి అడ్డుకోవాలనే ఉద్దేశంతో కొందరిని రెచ్చగొట్టి యూనివర్సిటీల్లో డబ్బు వసూలు చేస్తున్నారు. ఈ ఏడాది ప్రకటించబోయే డిఎస్సీని అడ్డుకోవాలని గత డిఎస్సీపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. వైసిపి నేతల తప్పుడు ప్రచారం, కుట్రలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత చైతన్యవంతం కావాలి. యువత జీవితాలపై వైసిపి చేస్తున్న దాడిపై రాష్ట్రవ్యాప్తంగా యువతీయువకులంతా తిరగుబాటు చేయాలని రవినాయుడు పిలుపునిచ్చారు.

**జగన్ ను యువత తరిమికొట్టడం ఖాయం: ఎమ్మెల్సీ శ్రీకాంత్**

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... శాసనమండలి ఎన్నికల సమయంలో ఎంతోమంది నిరుద్యోగులను కలసి, వారి పడుతున్న బాధలను ప్రత్యక్షంగా తెలుసుకున్నాం. ఒక్కపూట తిని కోచింగ్ కు ప్రిపేరైన పిల్లలను చూశాం. అటువంటి బిడ్డలపై తప్పుడు ఆరోపణలు చేయడానికి జగన్ కు ఎలా మనసు వస్తుందో అర్థంకావడం లేదు. లక్షలాది యువత ఆశలపై విషం చిమ్ముతున్న జగన్ నరరూప రాక్షసుడు అనే పదానికి ప్రత్యక్ష నిదర్శనం. వారు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా యువత కష్టపడి సాధించిన ఉద్యోగాలకు ఎటువంటి డోకా ఉండదు. కూటమి ప్రభుత్వం మీకు అండగా అంటుంది. యువత భవిష్యత్తును కాపాడటానికి ఏస్థాయికి వెళ్లడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామని పెద్దపెద్ద హామీలు ఇచ్చారు. యువత రక్తాన్ని చెమటగా మార్చి ఉద్యోగాలు పొందిన యువతపై అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు. జగన్మోహన్ రెడ్డి అవినీతి చరిత్ర ఏమిటో, ఆయన గత జీవితమేంటో రాయలసీమలో ఎవరిని అడిగినా చెబుతారు, అటువంటి వ్యక్తి పారదర్శకంగా నిర్వహించిన డిఎస్సీపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉంది.



రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఏకమై జగన్ ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ఎన్నికల సమయంలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శ్రీకాంత్ అన్నారు.

**యువత ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నారు: రాంభూపాల్ రెడ్డి**

మరో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నోటిఫికేషన్ నుంచి సెలక్షన్ వరకు విద్యాశాఖ అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా డిఎస్సీ ఎంపిక ప్రక్రియ పూర్తిచేసింది. అభ్యంతరాలకు అవకాశం ఇచ్చిన తర్వాతే ఫైనల్ సెలక్షన్ లిస్టు విడుదల చేయడం జరిగింది. సర్టిఫికేషన్ వెరిఫికేషన్ సమయంలో వివిధ కారణాలతో ఉద్యోగాలు రాని పలువురు అభ్యర్థులను నేను స్వయంగా విద్యాశాఖ అధికారుల వద్దకు తీసుకెళ్లి వారి అనుమానాలను నివృత్తి చేశా. యువత ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసే విధంగా ఈరోజు కొందరు మాట్లాడుతున్నారు. ఇది సరైన పద్ధతికాదు. వారంరోజులుగా వైసిపి నేతలు యువ టీచర్లపై తప్పుడు ఆరోపణలతో దండయాత్ర చేస్తున్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన అభ్యర్థుల లిస్టును పబ్లిక్ డొమైన్ లో పెడుతున్నాం. ప్రతిఒక్కరి సర్టిఫికేట్, అడ్రస్ లు అందులో ఉన్నాయి. వారు ఎలా ఉద్యోగం పొందారో పూర్తి వివరాలు ఉన్నాయి, వెరిఫై చేసుకోండి. తప్పు జరిగిందని నిరూపిస్తే బహిరంగ క్షమాపణకు మేం సిద్ధం. రోశయ్య అనే ఒక మోసగాడు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బేరసారాలకు దిగడమే ఈ అపోహలకు ప్రధాన కారణం. గతప్రభుత్వ హయాంలోనే ఆ వ్యక్తిపై శ్రీకాకుళం జిల్లాలో కేసునమోదైంది. బురదజల్లడమే వైసిపి పనిగా పెట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో గ్రూప్1 ఉద్యోగాల భర్తీ ఎంత అడ్డగోలుగా జరిగిందో రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ తెలుసు. మంగళగిరి సమీపంలోని హాయ్ ల్యాండ్ అనే ఎమ్యూజ్ మెంట్ పార్కులో డ్రైవర్లు, పనివాళ్లతో పేపర్లు దిద్దించారు. అటువంటి వైసిపి నేతలకు పారదర్శకంగా డిఎస్సీ నిర్వహించిన కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేసే అర్హత ఉందా అని రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

# మచిలీపట్నంలో అభివృద్ధి పనులను వేగం చెయ్యండి

- అధికారులలకు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం

**మచిలీపట్నం, మే 30 (మనసులో-మాట ప్రతినిధి) :**

మచిలీపట్నం నగరంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్ లతో కలిసి శనివారం సాయంత్రం మచిలీపట్నం శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మంగినపూడి తీర ప్రాంతంలో రిసార్టుల ఏర్పాటు, 84 ఎకరాలలో పీతల పెంపకం, శాసినిధులతో తాళ్లపాలెం వంతెన నిర్మాణం, తదితర భూ కేటాయింపులకు సంబంధించి రెవెన్యూ పరిధిలో గల



వివిధ రకాల భూ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ తో చర్చించారు. నగరపాలక సంస్థ పరిధిలో 13 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అంతర్గత మురుగునీటి వ్యవస్థ పనుల పురోగతిని సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు సాసి, భవ్య పథకాల కింద లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే నిమిత్తం త్వరలో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలన్నారు గ్రామాల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైనా లీకేజీలు ఉంటే సరి చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు, వినియోగంపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం ఆర్డిఓ సాంబశివరావు, సర్వే భూ రికార్డుల ఏడి లక్ష్మణ్ బాబు, మచిలీపట్నం తహసిల్దారు నాగభూషణం, మచిలీపట్నం నగరపాలక సంస్థ సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాల్ రావు, పలువురు సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయవాది అవకాశాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోండి

- **సీనియర్ సివిల్ జడ్జ్ టి. వెంకటేశ్వర్లు.**



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

సబ్ జైల్లో ఉండు ఖైదీలు ఉచిత న్యాయవాది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జ్ టి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సభ్యులను వారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారితో సమావేశాన్ని నిర్వహించి, చట్టాలపై అవగాహన కల్పించారు. తదుపరి ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఖైదీలకు అన్ని సౌకర్యాలు సబ్ జైల్లో ఉన్నాయా? లేదా? అనే విషయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎవరికైనా న్యాయవాది లేకుంటే ఉచితంగా కోర్టు ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. తదుపరి ఖైదీల గదులను వారు పరిశీలించారు. ఖైదీలకు పెట్టే భోజనాన్ని కూడా వారు రుచి చూశారు. ఖైదీలకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సబ్ జైలర్ కు వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట రామిరెడ్డి, నరసింహులు, బాబా ఫక్రుద్దీన్, సబ్ జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ నాయకులపై టీడీపీ నాయకులు ధ్వజం.




**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసి, అప్పట్లో అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లని మోసం చేసింది నిజం కాదా అని టిడిపి నాయకులు వైసీపీ నాయకుల పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేసకాల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రధాన ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇచ్చి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు. అయితే గొడ్డలి పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అవ్వక తవ్వకలు జరిగాయి అంటూ తెలపడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గత ఏడాది 16,347 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో ఉత్తీర్ణత సాధించిన 15,949 మంది యువతకు ఉపాధ్యాయులుగా భర్తీ చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కూడా ఏడు పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ వైయస్సార్సిపి పార్టీ వాళ్లకు ఇష్టం లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిబిఎన్ రామకృష్ణ, బీరే శ్రీనివాసులు, శామ్యూల్ ,ఆజాద్ పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ఐక్యతకు భంగం కలిగిస్తే ఊరుకోం: చిలకం మధుసూదన్ రెడ్డి




**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుపడితే సహించేది లేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరరావు రాజకీయ విశ్లేషకులు అని ఆయన వాక్యాలతో ఆంధ్ర తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రా లేదా తెలంగాణ నాయకుడు మాత్రమే కాదని ఆయన దేశాన్ని కూడా నాయకుడు అని, వేలాదిమంది అభిమానులు ఉన్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మరి కొంతమంది విశ్లేషకులు వైసిపి పార్టీ కోవత్తుగా మారి అనవసర వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరమని తెలిపారు. ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి ఏ ప్రాంతం అనేది లేదని ఎక్కడైనా పని చేయవచ్చునని వారు హితవు పలికారు. ఏదైనా తప్పులు చేస్తే ఆ ప్రభుత్వాలపై మాట్లాడాలని ఆ తప్పులను సరి చేసుకుంటున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ట్రాప్ లో పడి తెలుగు రాష్ట్రాల మధ్య రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వైసిపి పార్టీ దౌర్జన్యాలను ఎండ కట్టడానికి మా అధినేతతో పాటు టిడిపి బిజెపి బిజెపి పార్టీలను కలుపుకొని వైసీపీని సాగనంపడం జరిగిందని తెలిపారు. మున్ముందు కూడా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వారు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: తహసీల్దార్ సురేష్‌బాబు

**ధర్మవరం మే 30 (మనసులో మాట)**



ఎఫ్ పి షాపు డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి అమలు చేయాలని తాసిల్దార్ సురేష్ బాబు, సిఎస్డిటి రమణబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎఫ్ పి షాపు డీలర్లతో ఆర్డిఓ కార్యాలయ సమావేశము భవనములో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 1 మరియు 2 తేదీలలో బియ్యం పంపిణీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అన్ని నాన్ ఈ కేవైసీ కేసులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలి అని,సరుకుల పంపిణీ సమయంలో ప్రతి లబ్ధిదారుడికి బయోమెట్రిక్ ధృవీకరణ సక్రమంగా పూర్తి చేయాలి అని,ప్రతి నెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు సరుకుల పంపిణీ తప్పనిసరిగా పూర్తి చేయాలి అని తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన నిత్యావసర సరుకులను ప్రతి నెల 3వ తేదీ లోపు సరఫరా చేయాలి అని తెలిపారు. ఎఫ్ పి షాప్ స్టాక్ బోర్డును క్రమం తప్పకుండా నవీకరిస్తూ సరైన నిల్వ వివరాలను ప్రదర్శించాలి అని తెలిపారు.. లబ్ధిదారులు సరుకులు స్వీకరించిన అనంతరం క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి డీలర్లు ప్రోత్సహించాలి అని తెలిపారు. ఐ వి ఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్ కాల్స్ గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించి, అందిన సేవల ఆధారంగా సానుకూల స్పందన ఇవ్వాలన్నారు.సకాలంలో సరుకుల పంపిణీ, మర్యాదపూర్వక ప్రవర్తన, పారదర్శకత మరియు ఫిర్యాదుల తక్షణ పరిష్కారం ద్వారా ఐ వి ఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో 100 శాతము సానుకూల అభిప్రాయం సాధించేలా కృషి చేయాలి అని,నాణ్యమైన సేవలు అందిస్తూ, లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి అని తెలిపారు. పై సూచనలను పాటించడంలో ఏవైనా ఆలస్యం, నిర్లక్ష్యం లేదా ఉల్లంఘనలు జరిగినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

పట్టణంలోని మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ నెలవారీ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంల భద్రత విషయంలో రాజీ పడకూడదని, 24/7 పటిష్టమైన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య ధర్మవరం తహసీల్దార్ సురేష్ బాబు,ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఈశ్వరయ్య, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తోతాపూరి మామిడి కొనుగోళ్లు ప్రారంభం..



**గంగాధర నెల్లూరు, మే 30 (మనసులో మాట):**

Fగంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని జైన్ ఫామ్ ఫ్రెష్ మామిడి గుజ్జు పరిశ్రమలో మామిడికాయల కొనుగోలు మొదలయ్యాయి. గత ఏడాది కంటే నెల రోజులు ముందే ప్రారంభం కావడంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం టన్ను రూ. 7వేల రూపాయలు నిర్ణయించడంతో మొదటిరోజు 100 ట్రాక్టర్లు ఫ్యాక్టరీ ఎదుట క్యూ కట్టింది, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన కాయలు మాత్రమే తీసుకొని రావాలని పరిశ్రమ నిర్వాహకులు రైతులకు ఐడి కార్డులు అందజేశారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామస్థాయి నుండి జాతీయస్థాయికి మొదటి వరుసలో మద్దెల లోకేష్




**రైల్వే కోడూరు మే 30 మనసులో మాట:**

అథ్లెటిక్స్ రంగంలో గ్రామీణ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకుంటూ జాతీయ స్థాయికి ఎదుగుతున్నారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పరిసర ప్రాంతానికి చెందిన ఒక యువ అథ్లెట్ పరుగు పందాలలో అద్భుత విజయాలు సాధిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామానికి చెందిన ఎం. కొనయ్య, ఎం. ఆయిలమ్మల కుమారుడు మద్దెల లోకేశ్వర్ వృత్తిపరమైన క్రీడాకారుడిగా (ప్రొఫెషనల్ అథ్లెట్) రాణిస్తూ వరుస పతకాలతో దూసుకుపోతున్నారు. 2020 నుండి 2025 వరకు జరిగిన వివిధ క్రీడా పోటీలలో ఈ యువకుడు అసాధారణ ప్రతిభను కనబరిచారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఆరు సార్లు పాల్గొన్న ఈ క్రీడాకారుడు, వేర్వేరు విభాగాలలో స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నారు. 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందాలతో పాటు 4x400 మీటర్ల రిలే పోటీలలోనూ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు.రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ తన పరుగును కొనసాగించారు. భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో రెండు సార్లు, అలాగే సౌత్ జోన్ నేషనల్స్ పోటీలలో ఒకసారి చొప్పున మొత్తం మూడు సార్లు జాతీయ వేదికలపై పాల్గొని ప్రతిభను చాటారు. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, కఠిన శ్రమతో జాతీయ స్థాయి పోటీల వరకు ఎదిగిన ఈ యువ అథ్లెట్ ప్రదర్శన పట్ల స్థానికులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మనసులో మాట KANCHARLA

# సరైన అనుమతులు లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలి



- **డిమాండ్ చేసిన విద్యార్థి సంఘ నాయకులు**

**గూడూరు ( మనసులో మాట ) మే 30:**

స్థానిక ఒకటవ పట్టణ పరిధిలో ఉన్న ఓ ప్రైవేటు జూనియర్ కళాశాల సరైన అనుమతులు లేని బిల్డింగ్ లో కళాశాల నిర్వహిస్తుంది. దీనికి సంబంధించి గూడూరు ఆర్డీవో ఆఫీస్ ఏవో మేడం శిరీష కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 13వ తేదీ గ్రీవెన్స్ నందు మున్సిపల్ అధికారులు ఆ బిల్డింగ్ కు కళాశాల నడుపుటకు ఎటువంటి అనుమతి లేదు అన్నారు. నెల తిరగకముందే రూల్స్ అన్నీ మారిపోయి పర్మిషన్ వచ్చిందని చెప్తున్నారు. అదేవిధంగా టు టౌన్ లో ఉన్న ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలను కొని షిఫ్టింగ్ లేకుండా ఈ కళాశాల నడుపుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న ఈ కళాశాల అంశానికి రెన్యువల్ ఎలా వచ్చిందో అధికారులు తెలియచేయాలని డిమాండ్ చేశారు. ఆ కళాశాలకు సంబంధించిన పి ఆర్ ఓ లు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేస్తున్నారని విద్యార్థుల సంఘ నాయకుల దృష్టికి వచ్చిందన్నారు. తల్లిదండ్రులు ఆ మాయ మాటలు నమ్మకుండా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆ కళాశాలను ప్రోత్సహించవద్దని కోరారు. సంబంధిత అధికారులు కూడా ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వెంకటేష్ నాయకులు చందు గిరి వేణు పాల్గొన్నారు.

# మద్యపానం.. సేవించడం వల్లే కుటుంబాలు ఛిద్రం




- **యూహెచ్సీ డాక్టర్ రేష్మ, ఎన్టీసీపీ కోఆర్డినేటర్ లలిత**

**గూడూరు ( మనసులో మాట )మే 30:**

గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు వీధిలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఏఎన్ఎంలు, సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మా, నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం గూడూరు శాఖ కో ఆర్డినేటర్ లలిత మాట్లాడుతూ ఆదివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కావడంతో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంఓ ప్రసన్న సూచనలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించామన్నారు. ధూమ, మద్యపాన సేవనంతో కుటుంబాలు ఛిద్రమవుతాయన్నారు. ముఖ్యంగా యువకులు తమ తండ్రులు, సినిమాలలో హీరోలు సిగరెట్, బీడీ, చుట్ట, హాన్స్ వంటివి తీసుకోవడం చూసి అదొక ఫ్యాషన్ గా భావించి అలవాటు చేసుకుంటున్నారని అన్నారు. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధూమపానం, మద్యం సేవించడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే మద్యపానం ఆపివేయాలనుకునే వారికి కాళహస్తి, నెల్లూరు ఆస్పత్రులల్లో టోబాకో సెషన్ సెంటర్లలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పెద్ద మసీదు వీధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ నుండి సాధుపేట సెంటర్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బైరెడ్డిపల్లి మండల పరిధిలో జరుగుతున్న భూ కబ్జాలను అరికట్టాలలి



**పలమనేరు మే 30( మనసులో మాట):**

పలమనేరు ఆర్ డి ఓ భవానికి సిపిఐ విన్నతి బైరెడ్డిపల్లి మండల పరిధిలో జరుగుతున్నా భూ కబ్జా లను అరికట్టాలని కోరుతూ శనివారం పలమనేరు రెవెన్యూ డివిజన్ అధికారి వారికీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపి విన్నతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు మాట్లాడుతూ... గత కొన్ని సం రాలుగా బైరెడ్డి పల్లి మండల పరిధిలో కొంత మంది వంక పురంబోకు, కాలువ భూములు, స్మశాన భూములను దౌర్జన్యంగా అక్రమించుకొని కబ్జాలు చేసి దర్జాగా విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం తగదన్నారు భవిష్యత్తులో కాలువలు, వంక పురంబోకులు ఆక్రమణ గురి అయితే వర్షాకాలంలో ప్రవహించే నీటి ప్రవాహం గ్రామాల వైపు పయనించి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం లాగుతున్న భూ ఆక్రమణ జరుగుతున్న బైరెడ్డిపల్లి రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా పలమనేరు రెవెన్యూ డివిజన్ అధికారి జోక్యం చేసుకొని ఎవరైతే భూ కబ్జా చేశారు. ఆక్రమించుకున్నారో సంబంధిత రెవెన్యూ అధికారులు గుర్తించి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ప్రభుత్వ భూములు కబ్జాకు, ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి సి.చెన్నకేశవులు, సిపిఐ పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబు, గంగవరం మండలం సిపిఐ నాయకులు వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తా రైల్వే సీపీఆర్వో గా బాలాజీ కిరణ్

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 31:**

2013 బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (IRTS) అధికారి వై. బాలాజీ కిరణ్ దక్షిణ కోస్తా రైల్వే (South Coast Railway) ప్రధాన ప్రజా సంబంధాల అధికారి (CPRO)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

శ్రీ బాలాజీ కిరణ్ నవంబర్ 2025 నుంచి దక్షిణ కోస్తా రైల్వేలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌కమ్‌సెక్రటరీ టు జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భారతీయ రైల్వేల్లో ట్రాఫిక్, కమర్షియల్ విభాగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన గుంతకల్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా, సికింద్రాబాద్ మరియు హైదరాబాద్ డివిజన్లలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.వెంకటగిరికి చెందిన బాలాజీ



కిరణ్, శ్రీ కళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (SKIT)లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పట్టా పొందారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పూర్తి చేయడంతో పాటు, పొలిటికల్ సైన్స్ మరియు ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీలను కూడా సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నాయుడుపేటకు చెందిన ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. నాయుడుపేటలో "ఆశయ" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసుల్లో చేరకముందు సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. అలాగే ఢిల్లీలోని శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్‌గా సేవలందిస్తూ, అనేక మంది సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు మార్గదర్శకత్వం వహించారు.తన విస్తృత పరిపాలనా అనుభవం, వృత్తిపరమైన నైపుణ్యం, సమర్థమైన కమ్యూనికేషన్ సామర్థ్యాలతో వై. బాలాజీ కిరణ్ దక్షిణ కోస్తా రైల్వే ప్రజా సంబంధాలు, మీడియా అనుసంధాన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తారని రైల్వే వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

మనసులో మాట KANCHARLA

# వైయస్సార్ బూత్ లెవెల్ ఏజెంట్లు కు అవగాహన



**పలమనేరు మే 30( మనసులో మాట):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలమనేరు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ వెంకటే గౌడ గారి సారథ్యంలో పలమనేరు పట్టణంలోని వీ టి ఎస్ కళ్యాణ మండపం నందు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు ( బి.ఎల్ ఏ )లకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ - ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియపై అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. దాని ప్రాముఖ్యతను గుర్తించే వైఎస్ జగన్ ముందుగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, జూన్ 15 నుండి జూలై 14 వరకు బి.ఎల్. ఏ లకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్ల తొలగింపుకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా కృషి చేయాలని, తప్పుడు లేదా అనర్హ ఓట్లను నిబంధనల ప్రకారం గుర్తించి తొలగింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి కార్యకర్త అప్రమత్తంగా పనిచేయాలని, ఓటర్ల జాబితా పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఉండేలా పార్టీ శ్రేణులు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప ఎస్ ఐ ఆర్ . టాస్క్ ఫోర్స్ సభ్యులు వజ్ర భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పలమనేరు నియోజకవర్గ నాయకులు,బూతు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి జగనన్న పాలనలోనే సాధ్యం: తల్లెం భరత్‌కుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు మే 30 మనసులో మాట:**



ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఒక్క జగనన్న స్వర్ణ పాలనలోనే సాధ్యమవుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ బూత్ జోనల్ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానికంగా రైల్వే కోడూరులో రాజ్ కన్వెన్షన్ నందు నిర్వహించిన బి ఎల్ ఓలు బూత్ స్థాయి అధికారులు, పార్టీ బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చాయని గుర్తుచేశారు. కులం, మతం, వర్గం, రాజకీయాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజల గుమ్మటాలకే అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని కొనియాడారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి, నాడునేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలు మార్చడంతో పాటు, సచివాలయాల వ్యవస్థ ద్వారా గ్రామీణ స్వరాజ్యాన్ని సాకారం చేశారని వివరించారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భరత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను, గతంలో చేసిన అద్భుతమైన అభివృద్ధిని ఇంటింటికీ వివరించాలని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి కొండంత బలమని, వారి శ్రమను పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఇదే క్రమంలో ప్రతిపక్షాల తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలు కేవలం రాజకీయ ఉనికి కోసమే తప్పుడు ప్రచారాలు చేస్తూ, ప్రజలను నమ్మించేందుకు డ్రామాలాడుతున్నాయని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను నట్టేట ముంచిన నాయకులు, ఇప్పుడు మళ్లీ అబద్ధపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాల కుట్రలను, దుష్ప్రచారాలను బూత్ స్థాయిలోనే తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలందరూ జగనన్న పాలనలోని సంక్షేమాన్ని, అభివృద్ధిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని భరత్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించిన శ్రీ హిమాలయ గురూజీ



**ఏర్పేడు (గుడిమల్లం) మే 30 (మనసులో మాట) :**

శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానానికి శ్రీ హిమాలయ గురూజీ సంపూర్ణ పాదయాత్రలో భాగంగా శుక్రవారం విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న గురూజీకి దేవస్థానం చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి మరియు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గురూజీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీర్వచనాలను అందించారు.పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, విశేష అలంకరణలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. పౌర్ణమి వేడుకలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# సోమవారం నుంచి యూరియా పంపిణీ ప్రారంభం



- **చైర్మన్ భాస్కర్ ముదిరాజ్**

**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 30 (మనసులో మాట) :**

తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాలెం సింగల్ విండో బ్యాంకు చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ శనివారం విలేకరులతో మాట్లాడారు.తొట్టంబేడు మండలంలోని రైతులకు ఈ సోమవారం నుంచి యూరియా అందుబాటులో ఉంటుందని చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ తెలిపారు.ఖరీఫ్ పంటల సాగు దృష్ట్యా రైతులందరూ సకాలంలో యూరియా తీసుకొని ఉపయోగించుకోవాలని కోరారు.తంగేళ్లపాలెం సింగల్ విండో బ్యాంకు ద్వారా రైతులకు అవసరమైన మేర యూరియా పంపిణీ చేస్తామన్నారు. రైతులు తమ పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకొని బ్యాంకుకు రావాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ఎరువులు అందిస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని భాస్కర్ ముదిరాజ్ ఈ సందర్భంగా తెలిపారు.

## యువత పొగాకు కు దుర్వ్యసనానికి దూరంగా ఉండాలి.

- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ సంకరపు నరసింహులు.



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

యువత పొగాకు కు దుర్వ్యసనానికి దూరంగా ఉండాలి అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పలు సూచనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పొగాకు ఆరోగ్యానికి హానికరమని, దానిని ఏ రూపంలోనూ వాడకూడదు అని వారు తెలిపారు. అందులోని నికోటిన్ అనే రసాయనం శరీరంలోని అవయవాలపై దుష్ప్రభావాలకు కారణమవుతుందని తెలిపారు. పొగాకును సామాన్యంగా నోటి ద్వారా, పాన్ మసాలా, జెడ్డా రూపంలోనూ, బీడీ, సిగరెట్, రూపములో పొగ పీల్చుట ద్వారా ఉపయోగిస్తారు అని తెలిపారు. నోటి ద్వారా ఉపయోగించడం వలన నోటికి క్యాన్సర్ వస్తుందని, పొగ పీల్చడం వలన శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వస్తాయి అని తెలిపారు. అందులో సాధారణమైన దీర్ఘ కాలము తగ్గుతోపాటు స్వర పేటిక క్యాన్సరు ఊపిరితిత్తుల క్యాన్సరు వస్తాయని వారు తెలిపారు. రక్తనాలములలో అడ్డంకులు ఏర్పడి గుండెపోటుకు కూడా కారణమవుతుందని తెలిపారు. అంతేకాకుండా కడుపులో అల్సర్లు క్యాన్సర్ కూడా వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ విధంగా యువత యొక్క జీవన ప్రమాణం తగ్గడమే కాకుండా దుర్భరమైన జీవితం గడపవలసి వస్తుందని తెలిపారు. ఇంట్లో పొగ తాగే వారి వలన కుటుంబంలోని స్త్రీలు పిల్లలకు కూడా అనారోగ్యాలకు గురి అవుతారని తెలిపారు. యువతకు పొగాకుకు దూరం చేయుట సామాజిక బాధ్యత అని వారు గుర్తు చేశారు.

---

## ఘనంగా జరిగిన 56వ సిఐటియు ఆవిర్భవ దినోత్సవం వేడుకలు.. సిఐటియు నాయకులు



**ధర్మవరం మే 30 (మనసులో మాట):**

56వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు నాయకులు ఎస్ హెచ్ భాష, ఎల్ ఆదినారాయణ, చేనేత కార్మిక సంఘం నాయకులు జె. వి. రమణ, వెంకటస్వామి ,కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప మాట్లాడుతూ భారత దేశంలో సిఐటియు సంఘం కార్మికుల కోసం 56 సంవత్సరాలుగా కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ ఉన్నదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని, కార్మికుల పని దినాలను పెంచరాదని ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలని, స్కీం వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని ,పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ,కార్మికులకు సంబంధించిన అనేక రకాల సమస్యలను పోరాటాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే విధంగా పోరాటాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.

---

## పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న 'బడిపిలుస్తోంది' కార్యక్రమం

- జూన్ 1 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యాశాఖ అధికారుల పిలుపు




**తడ మే 30 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'బడిపిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా మండలంలో జూన్ 1న చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన ప్రచార రథం శనివారం మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు వేములు, మల్లికార్జునరావు మాట్లాడుతూ, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే మండల సమీపంలోని పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కొత్తగా పాఠశాలలో చేరబోయే చిన్నారులు వారి కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొనేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి, ఎక్కువ మంది హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోనే ఆదర్శవంతంగా, అంగరంగ వైభవంగా 'బడిపిలుస్తోంది' కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులు పిలుపునిచ్చారు.

---

## పదవి విరమణ ఉద్యోగికి బంగారు ఉంగరం బహుమతిగా ఇచ్చిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

**ముదిగుబ్బ మే 30: (మనసులో మాట):**




మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బిఎస్ శ్రీనివాసులు పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ సమక్షంలో ఏఓ శ్రీనివాసులు వారి శ్రీమతిని ఘనంగా సన్మానించారు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ ఏవో శ్రీనివాసులు 39 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని జిల్లా పరిషత్ లో గతంలో విధులు నిర్వహించారని ప్రజలు ఏ సమస్యపై కార్యానికి వచ్చిన నవ్వుతూ మాట్లాడుతూ వారి సమస్యలు తక్షణం పరిష్కరించే విధంగా చాలా కృషి చేసిన మంచి ఉద్యోగిగా పేరు ఉందని అన్నారు అనంతరం బంగారు ఉంగరాన్ని బహుమతిగా ఏవో శ్రీనివాసులకు అందించారు పదవీ విరమణ వీడ్కోలు పలికిన జిల్లా అధికారులు ఎంపీడీవోలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

---

## చప్పిడి మహేష్ నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సుగువాసి ప్రసాద్‌బాబు

**అన్నమయ్య బ్యూరో మనసులో మాట మే 30:**



చప్పిడి మహేష్ నాయుడు జన్మదిన వేడుకలో బస్టాండ్ & బస్సు షెల్టర్ ప్రారంభోత్సవంలో రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు సుగ వాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుండుపల్లి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న యువ నాయకుడు, ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ చప్పిడి మహేష్ నాయుడు గారి జన్మదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించామని తెలిపారు. సుండుపల్లిలో నూతనంగా నిర్మించిన బస్టాండ్ మరియు బస్సు షెల్టర్‌ను ప్రముఖ అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం చప్పిడి మహేష్‌నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. "ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువ నాయకుడు చప్పిడి మహేష్ నాయుడు. ఆయన సేవా దృక్పథం యువతకు ఆదర్శం" అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జ్ యల్లటూరి శ్రీనివాసరాజు, తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్, మదనపల్లి ఎమ్మెల్యే కుమారుడు జూనైద్ బాషా, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. .

# మత్తు రహిత సమాజమే లక్ష్యం- పీలేరు పరిధిలో 'డ్రగ్ డిటెక్షన్' కిట్లతో ముమ్మర తనిఖీలు

- గంజాయి రాపిడ్ టెస్ట్ లో పాజిటివ్ వస్తే కఠిన చర్యలు తప్పవు.. పీలేరు సిఐ. పి యుగంధర్

**పీలేరు మనసులో మాట మే 30:**





పీలేరులో మాదకద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి నిర్వహించారు . జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, గారి ఆదేశాల మేరకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించేందుకు అధునాతన సాంకేతికతతో కూడిన డ్రగ్ డిటెక్షన్ కిట్లను వినియోగిస్తూ ప్రత్యేక అవగాహన, తనిఖీ కార్యక్రమాలు నిర్వహించామని పీలేరు సిఐ పి యుగంధర్ తెలిపారు. రాయచోటి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ గారి పర్యవేక్షణలో పీలేరు సీఐ పి.యుగంధర్ ఆధ్వర్యంలో గతంలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన నిందితులు, అనుమానితులపై నిఘా ఉంచి శనివారం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది 8 మందికి యూరిన్ శాంపిల్ టెస్టులు చేయగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. యువత భవిష్యత్తును బుడిద పాలు చేస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పీలేరు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని, నిందితులపై నిరంతర నిఘా కొనసాగుతోందని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. సమాజాన్ని మత్తు రహితంగా మార్చడం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఇటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగానికి పాల్పడినా లేదా అక్రమ రవాణా చేస్తున్నట్లు గమనించినా, ఆ సమాచారాన్ని వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ, లేదా డయల్ 112 , ఈగల్ సెల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడుతాయని, మాదకద్రవ్యాల రహిత సురక్షిత నిర్మాణంలో ప్రజలందరూ పోలీస్ శాఖతో చేతులు కలపాలని అధికారులు పిలుపునిచ్చారు.

---

## గిరిజనులకు కేటాయించిన మేయర్ స్థానం విషయం లో కుటిల రాజకీయాలు మానాలి



- - జయవర్ధన్

**నెల్లూరు జిల్లా బ్యూరో( మనసులో మాట )మే 30:**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మాజీ మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నగరపాలక సంస్థ నెల్లూరు, 50 సంవత్సరాల తర్వాత ఈ మేయర్ స్థానం గిరిజనులకు రావడం జరిగింది. అయితే గతం లో జరిగిన పరిణామాల నేపత్యం లో దాదాపు మూడు నెలల సమయం గిరిజనులకు దక్కకుండా పొయిన్ది, ఎట్టకేలకు అనేక పరిణామాల నేపథ్యం లో తప్పక ఆ స్థానం లో గిరిజనులకు చెందిన వారిని కూర్చోబెట్టారు. అయితే మళ్ళీ అదే కుటిల రాజకీయాలు చేస్తూ ముందుగానే నెల్లూరు నగరపాలక సంస్థ కార్యవర్గాన్ని డిసాల్వ చేసి ఎన్నికలకు వెళ్ళాలి అనే ఆలోచన ప్రభుత్వ పెద్దలు చేస్తున్నట్టు నాకు ఉన్న సమాచారం. అటువంటి ఆలోచన ఉంటె వెంటనే విరమిచుకోవాలి అని ప్రభుత్వ పెద్దలను కోరుతున్న అన్నారు. ఇది గిరిజనుల హక్కులపై జరుగుతున్న దాడిగా మేము భావిస్తామని అన్నారు అటువంటి పరిస్థితి వస్తే రాజకీయపరమైన, న్యాయ పరమైన పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

---

## పదవ తరగతి యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 30:**

ఈ సంవత్సరం పదో తరగతిలో 480 మార్కులు పైగా సాధించినప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న యాదవ విద్యార్థినీ విద్యార్థులకు నెల్లూరు కొండాయపాలెం గేటు, గొలగమూడి రోడ్, సాయిబాబ గుడి వద్ద గల యాదవ భవన్ నందు ఈ నెల 31 ఆదివారం నాడు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఇతర యాదవ ప్రముఖులు అందరూ పాల్గొంటారు . కావున అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు దిగువ ఫోన్ నెంబర్ల కు 6300728589, 9490662651 ఈనెల 30వ తేదీలోగా ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా YEPA జిల్లా ప్రధాన కార్యదర్శి మేక మహేష్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బూచి మధుసూదన్ రావు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. కావలి లోని ఒక కళ్యాణ మండపం లో జరిగిన yepa కావలి కార్యవర్గ సమావేశం లో వారు మాట్లాడుతూ కావలి డివిజన్, కందుకూరు ప్రాంతానికి చెందిన యాదవ విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# సొంత బంధువు ఇంటిలో చోరీకి పాల్పడిన యువకుడు అరెస్ట్

- - చోరీ జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించిన తిరుపతి క్రైమ్ పోలీసులు.
- - రూ.28.16 లక్షల విలువైన 177.6 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం.
- - నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, మొదలగునవి స్వాధీనం.



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30:**
తిరుపతి నగరంలో సంచలనం కలిగించిన ఇంటి చోరీ కేసును జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (క్రైమ్స్) శ్రీ ఏ. శ్రీనివాసులు గారు, తిరుపతి క్రైమ్ సీఐ శ్రీ ఎన్. శివకుమార్ రెడ్డి గారి పర్యవేక్షణలో తిరుపతి క్రైమ్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. చోరీకి గురైన రూ.28,16,000 విలువైన 177.6 గ్రాముల బంగారు ఆభరణాలను పూర్తిగా రికవరీ చేయడంతో పాటు నేరానికి ఉపయోగించిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, ఇంటి తాళం చెవి, స్క్రూడ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్నారు.
అరెస్టు చేసిన నిందితుడు అన్యం పృథ్వీ (20), చెన్నారెడ్డి కాలనీ, తిరుపతి అర్బన్ మండలానికి చెందినవాడు. తనపై ఉన్న కుటుంబ నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని సొంత పెద్దమ్మ నివాసాన్నే లక్ష్యంగా ఎంచుకుని చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.
తిరుపతి క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలతో వేగవంతమైన దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం, అనుమానితుల కదలికలు, సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషిస్తూ కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని విచారణ కొనసాగించారు.

**చోరీ చేసిన విధానం.**
ఈ నెల 28వ తేదీన ఇంటి యజమానులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన విషయాన్ని గమనించిన నిందితుడు, ముందుగానే తన వద్ద ఉన్న తాళం చెవితో ఇంటిలోకి ప్రవేశించాడు. అనంతరం బెడ్‌రూమ్‌లోని బీరువా సేఫ్‌ను స్క్రూడ్రైవర్ సహాయంతో బలవంతంగా తెరిచి అందులో ఉన్న బంగారు ఆభరణాలను అపహరించాడు. అనంతరం ఎవరూ అనుమానించకుండా కుటుంబ సభ్యులతో సాధారణంగా వ్యవహరిస్తూ తనపై అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు.

**ఇలా పట్టుబడ్డాడు:**
హరే రామ హరే కృష్ణ రోడ్డు, అలిపిరి సమీపంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల సందర్భంగా నిందితుడు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించాడు. అతని వద్ద ఉన్న బంగారు ఆభరణాలపై విచారణ చేపట్టగా పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో అదుపులోకి తీసుకుని లోతుగా విచారించారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.
నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన మొత్తం 177.6 గ్రాముల బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, ఇంటి తాళం చెవి, స్క్రూడ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**నేరానికి కారణం:**
పోలీసుల విచారణలో నిందితుడు మద్యం సేవించడం, ధూమపానం వంటి వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఈ చోరీకి పాల్పడినట్లు వెల్లడించాడు. చోరీ చేసిన ఆభరణాలను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులకు చిక్కాడు. చోరీ జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, పూర్తి స్థాయిలో ఆస్తులను రికవరీ చేసిన తిరుపతి క్రైమ్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు అభినందించారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు**
విలువైన బంగారు ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లు లేదా సురక్షిత ప్రదేశాలలో భద్రపరచుకోవాలి.
ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. ఎల్‌హెచ్‌ఎంఎస్ (LHMS) సేవలను వినియోగించుకుని పోలీసుల సహకారం పొందాలని సూచించారు.

# మసీద్ వద్ద చికెన్ దుకాణం తొలగింపు పై హర్షం





**సూళ్లూరుపేట ( మనసులో మాట ) మే 30:**
సూళ్లూరుపేట మున్సిపాలిటీలోని ఎన్విఆర్ థియేటర్ ప్రక్కన ఉన్న మసీద్ వద్ద ఇబ్బందికరంగా వున్న చికెన్ దుకాణాన్ని కమిషనర్ చిన్నయ్య చొరవతో తొలగించడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు పట్టణ ప్రజలు కమిషనర్ చిన్నయ్య కి విన్నవించు కోవడంతో ఆ చికెన్ దుకాణం ను మున్సిపల్ సిబ్బంది తొలగించడం జరిగింది. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పాత్రికేయుల సమస్యల పై జాప్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ కు వినతి



- పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ అంశాలను పరిశీలిస్తాం
- సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ హామీ

**కడప , మే 30 (మనసులో మాట):**
రాష్ట్ర సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ గారిని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) జిల్లా నాయకులు కడప ఆర్ & బి గెస్ట్ హౌస్ లో జాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆర్ వి సూర్యనారాయణ రెడ్డి కడప జిల్లా అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రతిసారి ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ప్రభుత్వాలు హామీలు ఇవ్వడం, ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించడం అనంతరం ఆ ప్రక్రియను మధ్యలోనే నిలిపివేయడం వల్ల పాత్రికేయులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని వివరించారు. స్టేట్ పాలసీ పేరుతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీనికి చరమగీతం పాడి వెంటనే ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరారు. పాత్రికేయ వృత్తిలో దీర్ఘకాలంగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఇంటి స్థలం పొందని జర్నలిస్టులకు నిబంధనల పేరుతో ఇబ్బందులు కలిగించకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, గృహ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆర్థిక భద్రత కోసం జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జాప్ స్టేట్ జనరల్ సెక్రటరీ కడప జిల్లా అధ్యక్షులు తోపాటు ఉపాధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి, నాగేష్ నాయుడు, రామాంజనేయులు, రామ ప్రతాప్ రెడ్డి తదితరులు కలిసి తెలియజేయడం జరిగింది. జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన జాప్ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.

# జూన్ 2న శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి ( మనసులో మాట ) మే 30:**
కార్వేటినగరంలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జూన్ 2వ తేదీ ఉదయం 7.30 గంటల నుంచి 11 గంటల వరకు వైభవంగా జరగనుంది. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు జూన్ 6 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయ ప్రాంగణం,



గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు.

# కౌశలం పోర్టల్ ద్వారా పరిశ్రమలకు స్థానిక మానవ వనరుల కల్పనకు చర్యలు

# స్మార్ట్ పోలీసింగ్ తో రాష్ట్రంలోనే కడప జిల్లా అగ్రగామిగా చేయాలి

- రౌడీ లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలి
- నేర సమీక్షా సమావేశంలో కడప జిల్లా ఎస్.పి షెల్కేనచికేత్ విశ్వనాథ్



**కడప మే 30 (మనసులో మాట):**

స్మార్ట్ పోలీసింగ్ ఇండికేటర్స్ అయిన CEIR, ఈసాక్ష్య, సి.సి.టి.ఎన్.ఎస్, ఈ సమ్మన్స్ తదితర మాడ్యూల్స్ పై పట్టు పెంచుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడం ద్వారా రాష్ట్రంలోనే అగ్రగామి జిల్లాగా నిలిపేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గ స్మార్ట్ పోలీసింగ్ పై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి సంబంధిత నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన అనంతరం జిల్లా ఎస్.పీ స్మార్ట్ పోలీసింగ్ మాడ్యూళ్ళపై సమీక్ష నిర్వహించారు. ఈ ఆఫీస్ ను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని ఎస్.పి ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీ ని వినియోగించి నేరాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి ఇతర శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రౌడీలపై ఉక్కుపాదం మోపాలని, రౌడీ షీటర్ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ తో పాటు జిల్లా బహిష్కరణ కు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లాడ్జి లలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను సమీక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా రాత్రి, పగలు గస్తీ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. గతంలో జరిగిన ప్రాపర్టీ నేరాలలో సొత్తు రికవరీ చేయాలని, రికవరీ శాతం పెంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మహిళలపై నేరాలు జరగకుండా శక్తి టీముల నిఘా పెంచాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు , రాజంపేట ఏ.ఎస్.పి మనోజ్ రామనాథ్ హెగ్డే, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , కడప ఇంచార్జ్ డి.ఎస్.పి ఇ. బాలస్వామి రెడ్డి , జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు , ప్రొద్దుటూరు ఏ.ఎస్.పి విబు కృష్ణ ఐ.పి.ఎస్ , పులివెందుల డి.ఎస్.పి బి.మురళి నాయక్ , మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్ , సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.



- పారిశ్రామికవేత్తలు కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి
- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖీ.. సలహాలు, సూచనలు స్వీకరణ
- పరిశ్రమల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**పెనమలూరు, కృష్ణా జిల్లా, మే 30 (మనసులో మాట ప్రతినిధి) :**

పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నైపుణ్య మానవ వనరుల కొరత ఒకటని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కౌశలం పోర్టల్ కార్యక్రమాన్ని పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు సచివాలయం శాఖల ఆధ్వర్యంలో శనివారం పెనమలూరు నియోజకవర్గం కానూరులోని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఉపాధి కల్పన వేదిక "కౌశలం పోర్టల్" అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కౌశలం డైరెక్టర్ రవికుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై పరిశ్రమల్లో మానవ వనరుల అవసరాలు, ఎదురవుతున్న సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పారిశ్రామికవేత్తలతో జిల్లాలో నిర్వహించిన సమావేశాల్లో అత్యధికంగా వినిపించిన సమస్య నైపుణ్య మానవ వనరుల కొరతేనని పేర్కొన్నారు. స్థానికంగా కార్మికులు అందుబాటులో లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి సిబ్బందిని తీసుకురావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఉద్యోగ మేళాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయడానికి చాలా మంది ముందుకు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రొఫెషనల్ విధానంలో "కౌశలం" కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. ప్రతి స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ పరిధిలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను గుర్తించి, వారి విద్యార్హతలు, అనుభవం ఆధారంగా ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభ్యర్థులను సరిపోల్చి ఇంటర్వ్యూలకు పంపడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని వివరించారు.

జిల్లాలోని అనేక పరిశ్రమలు ఇంకా కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకోకపోవడం ఆందోళనకరమని, దీనికి ప్రధాన కారణం అవగాహన లోపమేనని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశ్రమల యజమానులు తమ మానవ వనరుల అవసరాలను పోర్టల్‌లో నమోదు చేస్తే స్థానికంగానే తగిన సిబ్బందిని అందించే అవకాశం ఉంటుందన్నారు. స్థానిక ఉద్యోగులను నియమించుకోవడం ద్వారా పరిశ్రమలకు వసతి, రవాణా వంటి అదనపు వ్యయాలు తగ్గడమే కాకుండా ఉద్యోగుల ఉత్పాదకత, ఉద్యోగ స్థిరత్వం కూడా పెరుగుతాయని చెప్పారు. పరిశ్రమల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. “ముందుగా పరిశ్రమలను గ్రౌండ్ చేయండి... మీకు తోడుగా నేనుంటాను. ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అన్ని విధాల సహకారం అందిస్తోంది. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ఐదేళ్లుగా భూములు కేటాయించుకొని కూడా ప్రారంభం కాని పరిశ్రమ యూనిట్లకు నోటీసులు జారీ చేసి అవసరమైతే కేటాయింపులు రద్దు చేసే చర్యలు తీసుకుంటాం” అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో నిరుద్యోగాన్ని తగ్గించి, స్థానిక యువతకు అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కౌశలం కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు పారిశ్రామికవేత్తలు తమ సూచనలు, సలహాలు అందించాలని, జిల్లాలోని అన్ని పరిశ్రమలు తప్పనిసరిగా కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**కౌశలం ద్వారా స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు**

**ఎంప్లాయర్లు, ఉద్యోగార్థులకు వారధిగా కౌశలం ప్లాట్‌ఫారమ్**

**కౌశలం పోర్టల్ డైరెక్టర్ రవికుమార్**

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "కౌశలం" కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని కౌశలం ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ తెలిపారు. ఉద్యోగాలను అందించే సంస్థలు ఒకవైపు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు మరోవైపు ఒకరినొకరు చేరుకోవడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు కౌశలం వారధిగా పనిచేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ఈ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా అమలు చేయగలుగుతున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14,006 సచివాలయాల ద్వారా ఉద్యోగార్థుల వివరాలను సేకరించి, వారి విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో నిర్వహించే అసెస్‌మెంట్ పరీక్షలు పాస్ లేదా ఫెయిల్ కోసం కాదని, అభ్యర్థులు అందించిన వివరాలను ధృవీకరించడానికేనని వివరించారు. దీని వల్ల ఎంప్లాయర్లకు విశ్వసనీయమైన సమాచారంతో కూడిన అభ్యర్థులు అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు. డిసెంబర్ 2025 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది ఉద్యోగార్థులకు అసెస్‌మెంట్ నిర్వహించామని, ప్రతిరోజూ సుమారు 30 వేల మంది అభ్యర్థులకు షెడ్యూలింగ్ జరుగుతోందని తెలిపారు. ఏ జిల్లాలో ఏ తరహా నైపుణ్యం కలిగిన యువత ఎక్కువగా ఉన్నారో గుర్తించి, వారికి అనుగుణంగా పరిశ్రమలు, సంస్థలను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. మే నెలలో ప్రతిరోజూ రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో నియామక ప్రక్రియలు నిర్వహించబడ్డాయని, దాదాపు 4వేల నుంచి 5వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం బజాజ్ ఫైనాన్స్, హెటిరో డ్రగ్స్, టాటా ఎలక్ట్రానిక్స్, అపోలో టైర్స్ వంటి ప్రముఖ సంస్థలు కౌశలం ద్వారా నియామకాలు చేపడుతున్నాయని తెలిపారు. స్థానిక యువతకు వారి స్వంత జిల్లాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పించడం, రాష్ట్రం వెలుపలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా చేయడం కౌశలం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులు అందుబాటులోకి రావడంతో పాటు యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.

కౌశలం గొప్ప పోర్టల్..

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం









- **కావలిలో 48 మంది లబ్ధిదారులకు రూ.35.37 లక్షల చెక్కుల పంపిణీ**
- **మహానాడు తీర్మానాల అమలే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలి: ..**
- **.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట )మే:30:**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సలు,ఇతర అవసరాల సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా 35వ విడతలో 48 మంది లబ్ధిదారులకురూ.35,37,408 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డిమాట్లాడుతూ..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఇప్పటివరకు కావలి నియోజకవర్గంలో 1,188 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.9,66,47,935 మేర ముఖ్యమంత్రి సహాయనిధి అందజేయడం జరిగిందన్నారు.అవసరమైన సమయంలో ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంలో సీఎంఆర్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ఇటీవల మే 27, 28 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఘన విజయవంతమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి పలు కీలక తీర్మానాలు మహానాడులో ఆమోదించారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోందనిచెప్పారు.పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణరూపొందించ బడిందన్నారు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మహానాడునువిజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.మహానాడు విజయవంతానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ,నిర్వాహకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. కావలి నియోజకవర్గంలోని 12 క్లస్టర్లు,మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో మహానాడును ఘనంగా నిర్వహించి పార్టీ పట్ల తమ నిబద్ధత, క్రమశిక్షణను చాటుకున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.మహానాడులో ఆమోదించిన తీర్మానాలను ప్రతి కార్యకర్త అధ్యయనం చేసి వాటి అమలుకు కృషి చేయాలనిసూచించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు విషయంలో తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే పార్టీ లక్ష్యమని చెప్పారు. వచ్చే మహానాడు నాటికి ఈసారి తీసుకున్న తీర్మానాల అమలులో గణనీయమైన పురోగతి సాధించి పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్‌కు మంచి పేరు తీసుకురావాలని కార్యకర్తలకుపిలుపునిచ్చారు.అదేవిధంగా కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ద్వారా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సహాయం అవసరమైన ప్రతి అర్హుడికి సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వానికి పంపించడం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధిదారులకు సహాయం అందుతోందన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి కోసం అడిగిన వెంటనే స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కావలి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,అల్లూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సోమశిల చైర్మన్ కండ్లకుంట మధు బాబు నాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు కోసూరి ప్రత్యూష, తెలుగుదేశం పార్టీ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు

- **ప్రజా వ్యతిరేక పాలనపై రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి – సజ్జల రామకృష్ణారెడ్డి**



**అమరావతి, మే 30 (మనసులో-మాట బ్యూరో):**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిన అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

శనివారం తాడేపల్లిలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో టీడీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు సహా అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. ప్రజలకు జరిగిన అన్యాయం, మోసం, దగా గురించి విస్తృత స్థాయిలో చర్చ జరిగేలా కార్యక్రమాలను రూపొందించినట్లు చెప్పారు.

కార్యక్రమాల షెడ్యూల్

**జూన్ 1: పార్టీ కేంద్ర కార్యాలయంలో పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ.**

**జూన్ 2: జిల్లా కేంద్రాల్లో జిల్లా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ.**

**జూన్ 3: నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ.**

**జూన్ 4: మండల కేంద్రాల్లో టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన బాండ్ల ప్రతులను దహనం చేస్తూ నిరసన కార్యక్రమాలు.**

**జూన్ 8 లేదా 9: ప్రభుత్వ వైఫల్యాలు, యువత, మహిళలు, రైతులకు జరిగిన మోసాలపై ఇండోర్ సమావేశాలు. సమావేశాలకు ముందు నల్ల బెలూన్లు ఎగరవేయడం, ఫోటో ఎగ్జిబిషన్ లేదా వీడియో ప్రదర్శన నిర్వహించడం.**

**జూన్ 12: నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు.**

ఈ కార్యక్రమాలన్నీ ప్రజల్లో చర్చనీయాంశంగా మారేలా నిర్వహించాలని, టీడీపీ ప్రభుత్వం చేసిన మోసాలు, అమలు కాని హామీలను ప్రజలకు వివరించాలని సజ్జల సూచించారు. ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రతినిధులు, కలిసివచ్చే రాజకీయ పార్టీలను కూడా ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని కోరారు.

డీఎస్సీ అంశంపై పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రెండేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న నష్టాలను విస్తృతంగా వివరించగలిగితే ప్రజల మద్దతు మరింత పెరుగుతుందని చెప్పారు. పార్టీ కమిటీలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రెండేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలపై తీర్మానాలు చేసి వాటిని డిజిటల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తి, ఆగ్రహాన్ని ఎంత సమర్థంగా ప్రతిబింబించగలిగితే ఉద్యమం అంత విజయవంతమవుతుందన్నారు. అందరూ దీనిని సవాల్‌గా తీసుకుని సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని, నియోజకవర్గ సమన్వయకర్తలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సజ్జల సూచించారు.

**ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి**

జూన్ 15 నుంచి జులై 14 వరకు ఎస్ఐఆర్‌కు సంబంధించి ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. బీఎల్ఏలు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని, సర్వే ప్రారంభమయ్యేలోగా అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు స్థానిక నాయకులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.

అలాగే జూన్ 1న యువజన విభాగం ఆధ్వర్యంలో డీఎస్సీ అంశంపై చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, పార్టీ ఐడీ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

మనసులో మాట
KANCHARLA

# శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మే 30 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన, రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని రోగులు ఎమ్మెల్యేకు తెలియజేయడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. చెన్నైలోని అపోలో ఆసుపత్రి నుంచి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వచ్చి రోగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ రవి కృష్ణ రెడ్డికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. డాక్టర్ రవికృష్ణా రెడ్డి నెలకు రెండు సార్లు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వచ్చి ఉచిత వైద్య సేవలు అందిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం దాతల సహకారంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరో 92 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, అనంతరం రోగులకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణంలో మెరుగైన వైద్యసౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఆసుపత్రిని ప్రజలకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# చిట్టత్తూరులో పర్యటించిన స్వచ్ఛ రథం



**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 30 (మనసులో మాట) :**

తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు గ్రామంలో శుభ్రమైన పల్లెలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథం పర్యటించింది. గ్రామ సచివాలయ అభివృద్ధి అధికారిణి శాంతి, గ్రీన్ అంబాసిడర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి వ్యర్థ వస్తువులను సేకరించారు. గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున స్పందించి తమ వద్ద ఉన్న పాత ప్లాస్టిక్, లోహపు వస్తువులను స్వచ్ఛ రథానికి అందజేశారు. గ్రామ అభివృద్ధి అధికారిణి శాంతి మాట్లాడుతూ ఇంట్లో నెలల తరబడి పనికిరాకుండా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత లోహపు వస్తువులు, ఇతర నిరుపయోగ సామగ్రిని సేకరించి వాటికి బదులుగా నగదు లేదా నిత్యావసర వస్తువులను గ్రామస్తులకు అందజేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. మార్కెట్ ధరకు అనుగుణంగా నగదు అందజేస్తామని తెలిపారు. నగదు వద్దనుకునే వారికి నిత్యావసర వస్తువులను అందించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రామాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు ఈ విధానం శాశ్వత పరిష్కారంగా మారుతుందని, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయశ్రీ




**సూళ్లూరుపేట మే 30 (మనసులో మాట):**

సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫిష్ మార్కెట్ ప్రాంతంలో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పారిశుధ్య కార్మికులతో కలిసి ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ఫిష్ మార్కెట్ పరిసరాల్లో పరిశుభ్రత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పారిశుధ్య సిబ్బందితో కలిసి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చేపడుతున్న చర్యలను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులకు తగిన సూచనలు చేశారు.

# కాలువల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ బాటిళ్లు.. ప్రజల్లో పెరగాల్సిన అవగాహన

**శ్రీకాళహస్తి మే 30 (మనసులో మాట) :**



శ్రీకాళహస్తి పట్టణంలోని కాలువలు ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు మరియు ఇతర వ్యర్థాలతో నిండిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజలు రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని అధికంగా చేస్తుండటంతో అవి చివరకు కాలువలు, చెరువులు, రహదారుల పక్కన పేరుకుపోతున్నాయి. కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారడమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. వర్షాకాలంలో ఇవి నీటి ప్రవాహాన్ని అడ్డుకుని వరదలు, నీటి నిల్వలకు కారణమవుతాయి. అలాగే దోమల పెరుగుదలకు అవకాశం కల్పించి ప్రజారోగ్య సమస్యలను సృష్టిస్తాయి. కాలువల్లో కనిపిస్తున్న ప్లాస్టిక్ బాటిళ్ల దృశ్యాలు ప్రజలకు కనువిప్పు కలిగించేలా ఉన్నాయి. ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉంటూ, వాటికి బదులుగా పునర్వినియోగ వస్తువులను ఉపయోగించడం అవసరం. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్త సేకరణ కేంద్రాలకు అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలి. స్వచ్ఛమైన పట్టణం, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు.

# నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**సూళ్లూరుపేట మే 30 (మనసులో మాట):**



సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రతి వారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే అని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. శనివారం సూళ్లూరుపేట మండలం కడపట్ర పంచాయతీలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పంచాయతీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అటు అభివృద్ధి ఇటు సంక్షేమ కోసం శ్రమిస్తూ రాష్ట్రాన్ని సరైన గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కడపట్ర పంచాయతీలో వచ్చిన 377 అర్జీలను వివిధ శాఖల అధికారులకు పంపి త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శైలాకుమారి, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, తెదేపా రూరల్ అధ్యక్షులు పాకం వెంకట సుబ్బయ్య, మాజీ రూరల్ అధ్యక్షులు కొక్కు శంకరయ్య, మాజీ సర్పంచ్ లు వెంకటేశ్వర్లు, తిరుపాలు, యల్లయ్య, సుధాకర్ రెడ్డి, మురళి రెడ్డి, మండల ఐ టీడీపీ అధ్యక్షులు ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అర్జీదారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథం సేవలు పరిశీలించిన భాను ప్రసాద్




**కలకడ( మనసులో మాట):** స్వచ్ఛ రథం షెడ్యూల్‌లో భాగంగా శనివారం బాలయ్యగారి పల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ రథం సేవలు ప్రజలకు అందించ బడుతున్నాయి. ఈ సందర్భంగా కలకడ ఎంపీడీఓ ఆకస్మికంగా గ్రామంలో ఫీల్డ్ పర్యటన నిర్వహించి స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించారు.స్వచ్ఛ రథం ద్వారా గ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత కార్యక్రమాలు ఎలా అమలవుతున్నాయో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి స్వచ్ఛ రథం సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలకు పొడి చెత్తను వేరుగా సేకరించి స్వచ్ఛ రథానికి అందజేస్తే ప్రభుత్వం అందించే ప్రోత్సాహక పథకాల ద్వారా అవసరమైన సరుకులు పొందే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ రథం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, తడి చెత్త-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, శానిటరీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రత కోసం చేపడుతున్న స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రజలు అభినందించారు.

# బాలయ్యగారి పల్లెలో ఉపాధి హామీ పనుల పరిశీలన

- పనులు నాణ్యతగా పూర్తి చేయాలని కూలీలకు ఎంపీడీఓ భాను ప్రసాద్ సూచన.



**కలకడ (మనసులో మాట):** కలకడ మండలంలోని బాలయ్యగారిపల్లె గ్రామపంచాయతీలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ భాను ప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో చేపడుతున్న ఫీడర్ ఛానల్ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.శ్యామలకుంట నుంచి చిన్న ఒడ్డుకుంట వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర చేపడుతున్న ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించిన ఆయన, పనుల నాణ్యత, పురోగతి, కూలీల హాజరు తదితర అంశాలపై ఆరా తీశారు. అక్కడ పనిచేస్తున్న కూలీలతో నేరుగా మాట్లాడి వేతనాలు సకాలంలో వారి ఖాతాల్లో జమ అవుతున్నాయా, పనుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు.అనంతరం మస్టర్ రోల్స్‌ను పరిశీలించి, గ్రామంలో మరింత మంది కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకుడికి సూచించారు. గ్రామ ప్రజలను చైతన్యపరిచి ఉపాధి హామీ పనులకు అధిక సంఖ్యలో హాజరయ్యేలా మొబిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "జలధార - జలహారతి" కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. నీటి వనరుల అభివృద్ధి, భూగర్భ జలాల పరిరక్షణ, వ్యవసాయానికి నీటి లభ్యత పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడుతోందని తెలిపారు.అలాగే గ్రామంలో జరుగుతున్న అన్ని ఉపాధి హామీ పనులను జూన్ 15లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కూలీలు అందరూ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని, గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు .ఈ పరిశీలన కార్యక్రమంలో కలకడ ఏపీఓ సుజాత, ఈసీ నాగవేణి, క్షేత్ర సహాయకుడు మల్లికార్జునతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ దగ్గర సిఐటియు జెండా ఆవిష్కరణ

**రాజంపేట (మనసులో మాట ప్రతినిధి) మే 30:**

రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ దగ్గర సిఐటియు జండా ఆవిష్కరణ చేయడం జరిగినది

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ సిఐటియు దేశవ్యాప్తంగా ఎంతో మంది కార్మికులకు అండగా ఉంటూ కనీస వేతనం చట్టాల కోసం వాళ్ళ హక్కుల కోసం అన్నిరంగాల్లోని కార్మికులకు అండగా ఉంటూ వాళ్ళ సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతుంది. ప్రధానంగా సిఐటి లక్ష్యం




కనీస వేతనం చట్టం అమలు చేయాలా నాలుగు లేబర్ కోళ్లు రద్దు చేయాలా కార్మికులందరికీ కూడా మెడికల్ ఉచితంగా వైద్యం అందించాలి ఈ మూడు డిమాండ్ పైన పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పివి రమణ, ఎం లక్ష్మీదేవి, సిహెచ్ బాబయ్య, ప్రసాదు, రమణ, బుజ్జమ్మ, ఆటో యూనియన్ నాయకులు పెంచలయ్య, చిన్న , విష్ణు తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.

# మురుగునీటి కాలువల్లో వ్యర్థాలు - అనారోగ్యానికి మార్గాలు



- డిప్యూటీ కమిషనర్ అమరయ్య.

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30:** మురుగునీటి కాలువల్లో వేసే వ్యర్థాల వలన ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య ప్రజలకు సూచించారు ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా అన్నారావు కూడలి వద్ద ఉన్న పెద్ద డ్రైనేజి కాలువలో పేరుకుపోయిన చెత్త, మట్టిని శనివారం ఉదయం తొలగించారు. కాలువల్లో చెత్త వేయడం వలన కలిగే అనర్థాలపై డిప్యూటీ కమిషనర్ అమరాయ్యతో గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సిబ్బంది కలసి ప్రజలకు అవగాహన కల్పించారు. కాలువల్లో చెత్త చెదారం వేయడం వలన అవి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో ఇరుక్కుపోయి కుళ్ళిపోతున్నాయని తెలిపారు. అలాగే మురుగునీరు సజావుగా వెళ్ళక రోడ్డుపైకి వచ్చి అపరిశుభ్రత ఏర్పడుతోందని తెలిపారు. అలాగే దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలు అవుతారని తెలిపారు మీ ఇల్లు, కార్యాలయాల వద్ద ఏర్పడిన చెత్త ను తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు గా విభజించి తమ సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. అంతే తప్ప కవర్లలో కట్టి కాలువల్లో, కూడళ్ళలో వేయవద్దని తెలిపారు. నగరపాలక అధికారులకు, సిబ్బందికి సహకరించి స్వచ్ఛ తిరుపతి సాధనకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు, వాగులను సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విభాగం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సాయి గిరిధర్ కు డీఎస్పీగా పదోన్నతి



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ లో రిజర్వు ఇనస్పెక్టర్ (ఆర్ఐ) బి సాయి గిరిధర్ కు డీఎస్పీ గా పదోన్నతి లభించింది. బాధ్యతలు స్వీకరించిన ఆయన తిరుపతి జిల్లా ఎస్పీ, టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారిని జిల్లా పోలీసు కార్యాలయంలో కలిశారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారిని కలిశారు. తాను డీఎస్పీ గా పదోన్నతి పొందడంతో వారిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నట్లు ఆయన తెలిపారు. డీఎస్పీగా మరింత బాధ్యతతో విధి నిర్వహణ చేస్తానని అన్నారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఏఎస్పీ శ్రీ జె. కులశేఖర్ గారిని కూడా ఆయన కలుసుకున్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుపతి..





- **ఆత్మతత్వాన్ని చాటిన దివ్య రథయాత్ర**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30:**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శనివారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామ స్మరణలతో తిరువీధులు మార్మోగగా, వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు.ఉదయం 5.40 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీ రోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. మార్గమంతా భక్తులు టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారికి మంగళారతులు అర్పించారు.రథోత్సవం వెనుక ఆధ్యాత్మిక సందేశం:రథోత్సవం కేవలం ఉత్సవం మాత్రమే కాదు, ఆత్మజ్ఞానాన్ని బోధించే మహత్తర తాత్విక సందేశం కూడా. ఆత్మను రథికుడిగా, శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనసును పగ్గంగా, ఇంద్రియాలను గుర్రాలుగా, విషయాలను వీధులుగా భావించడం ద్వారా ఆత్మ-అనాత్మ వివేకాన్ని ఈ ఉత్సవం భక్తులకు బోధిస్తుంది.వేడుకగా స్నపన తిరుమంజనం:రథోత్సం అనంతరం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారికి, నమ్మాళ్వార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, వివిధ పండ్లరసాలతో విశేష అభిషేకం చేశారు. నేడు అశ్వవాహనంపై గోవిందుడి దివ్య దర్శనం:సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ జరగనుంది. అనంతరం రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. రథోత్సవంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ జి. భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ ఏబి నారాయణ చౌదరి, ఆలయ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, పోలీసు అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మే 31న కపిలతీర్థంలో చక్రస్నానం:

శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 31, ఆదివారం ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు కపిలతీర్థం (ఆళ్వార్ తీర్థం)లో చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఉదయం 6 గంటలకు స్వామివారు, అమ్మవార్లు తిరుచ్చిపై, చక్రతాళ్వార్ పల్లకీలో కపిలతీర్థానికి ఊరేగింపుగా బయలుదేరనున్నారు. చక్రస్నానం అనంతరం పీఆర్ తోటకు వేంచేపు చేసి, సాయంత్రం 6 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

# మీడియా సమాజానికి దిశానిర్దేశం చేయాలి: కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**కడప, మనసులో మాట మే 30:**

వార్తలు కేవలం సంఘటనల వివరణగా కాకుండా సమాజానికి వెలుగు చూపే టార్చిలైట్‌లా ఉండాలని, ప్రజల్లో చైతన్యం పెంచి సామాజిక మార్పుకు వారధిగా నిలవాలని వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గ్రామీణ విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల పునశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మీడియా ప్రతినిధులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే విధంగా కనీసం 70 శాతం మేర ఉపయోగకరమైన వార్తలు అందించే దిశగా జర్నలిస్టులు ఆలోచించాలని అన్నారు. "వార్త అనేది కేవలం సమాచారం కాదు, సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి" అని పేర్కొన్న ఆయన ప్రజా సమస్యలపై లోతైన అధ్యయనం చేసి నిర్మాణాత్మక చర్చకు దోహదపడే కథనాలు అందించాలని కోరారు. భావ ప్రకటన స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా సమానంగా ఉండాలని, వృత్తి నైతిక విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. డిజిటల్ యుగంలో కంటెంట్ క్రియేషన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, కృత్రిమ మేధస్సు, డిజిటల్ మీడియా, ఆధునిక సమాచార సాంకేతికతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా వ్యవహరించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా వారధిగా నిలుస్తోందన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ పద్మజ మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధి కోసం అకాడమీ నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు రామసుబ్బారెడ్డి మీడియా సమాజ హితం కోసం శక్తివంతమైన భాగస్వామిగా నిలవాలని పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయులు, రచయిత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మంచి వార్తలో ఏమి, ఎక్కడ, ఎప్పుడు, ఎవరు, ఎందుకు అనే ఐదు అంశాలపై స్పష్టత ఉండాలని వివరించారు. గ్రామీణ జర్నలిస్టులే మీడియా వ్యవస్థకు మూలస్తంభాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు, వీడియోగ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలీ

**ముదిగుబ్బ మే 30: (మనసులో మాట ):**



ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొలకవేముల నందు డాక్టర్ A.N. చైతన్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పొగాకు తాకడం వల్ల వచ్చే అనర్థాలను గురించి వివరించి పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల పొగతాగే అలవాటు ఉన్న వారు పొగ త్రాగని వారి కంటే పది సంవత్సరం ముందే మరణిస్తారని, పొగాకు తాగినప్పుడు ఊపిరితిత్తులలో ప్రవేశించి ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటికి క్యాన్సరు, స్వర పేటిక, గొంతు క్యాన్సర్, మహిళల్లో పునరుత్పత్తి సమస్యలు, గర్భ స్రావలు మరియు పిల్లల్లో పుట్టుకతోనే శరీర లోపాలు మొదలైనవి జరుగుతాయని పొగాకు అలవాటు కాదు అది నిశ్శబ్ద ప్రమాదమని, పొగాకు వాడకం తగ్గేది కాదు పూర్తిగా మానితేనే క్యాన్సర్ నుండి గెలుపు వస్తుంది,ఒక మంచి నిర్ణయం పొగాకు గుడ్ బై ఆరోగ్యానికి పునాది అని తెలియజేసి ప్రజలందరి చేత భవిష్యత్తులో పొగాకు ఉత్పత్తులను ఉపయోగించమని అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను గాని మరియు సమాజంలో ఇతర వ్యక్తులను గాని పొగాకు ఉత్పత్తులను వాడకుండా చూసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ A.N. చైతన్య,MPHEO వేణుగోపాల్ రెడ్డి, సూపర్వైజర్ P. N. రవిశంకర్, అలివేలమ్మ , CHO భార్గవి , ANM కృష్ణవేణమ్మ,MPHA(M) హరినాథ్ రెడ్డి LT మహబూబ్ బాషా ,SN గంగాదేవి , ఆశ వర్కర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా వర్జిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యదర్శులుగా చిరంజీవి, బాబు

- హార్దికశుభాకాంక్షలు తెలిపిన ఏపీటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు

**గూడూరు( మనసులో మాట ) మే 30:**





ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాటం చేసే ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్ చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శిగా ఎస్ కే బాబులను విజయవాడలో జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా రాబోయే రెండు సంవత్సరాలకు చిల్లకూరు మండలం పాలిచర్ల వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సంచి.చిరంజీవి అదేవిధంగా గూడూరు మండలంలోని నెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న . ఎస్. కె.బాబు లను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .వీరిరువురు గూడూరు ప్రాంత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడు ముందుంటారని వీరు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదగడం గూడూరు ప్రాంత ఉపాధ్యాయులకు వారి సమస్యలు తీర్చుకోవడానికి ఒక శుభ పరిణామంగా ఉంటుందని గూడూరు మండల ఏ పిటిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రెండు సంవత్సరాలు ఉపాధ్యాయ వర్గాల సమస్యలైన సర్వీసు, ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేయాలని, విద్యార్థుల సంక్షేమం కోసం అలుపెరుగనిపోరాటం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎస్.చిరంజీవి,రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ కే .బాబు లకు ఏపిటిఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడు ఏ. భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎమ్. లక్ష్మీ నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జైపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బి శివకుమార్ లు, గూడూరు టౌన్ నాయకులు శివరాం ప్రసాద్ ,షఫీ , మోహన్ , కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

# డిజిటల్ రంగంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమం

- కడప సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ మధు మల్లేశ్వర్ రెడ్డి

**కడప, మనసులో మాట, మే,30,**



డిజిటల్ యుగంలో నేరాల స్వరూపం మారిపోతోందని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే ఆర్థిక, సామాజిక నష్టాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని కడప సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర్ రెడ్డితెలిపారు. ఆయన మాట్లాడుతూ, "చట్టవిరుద్ధంగా జరిగే ఏ చర్యనైనా నేరం (Crime) అంటారు. వ్యక్తి, సమాజం లేదా ప్రభుత్వానికి హాని కలిగించే చర్యలు నేరాలుగా పరిగణించబడతాయి. అయితే కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా వేదికలు లేదా ఇతర డిజిటల్ సాంకేతికతలను ఉపయోగించి జరిగే నేరాలను సైబర్ క్రైమ్ (Cyber Crime) అంటారు" అని వివరించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్లు, ఫేక్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్, ఫేక్ లింకులు, OTP మోసాలు, డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు, పెట్టుబడుల పేరుతో మోసాలు, ఉద్యోగ అవకాశాల పేరుతో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. జర్నలిస్టులు కేవలం వార్తలను ప్రచారం చేయడమే కాకుండా ప్రజల్లో చైతన్యం కల్పించే బాధ్యతను కూడా నిర్వర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై వచ్చిన ప్రతి సమాచారాన్ని పరిశీలించి, నిజానిజాలు నిర్ధారించి ప్రజలకు చేరవేయాలని అన్నారు. ప్రజలకు అవగాహన పెరిగితే సైబర్ నేరాల బారిన పడే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారం నిజం కాదని, తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయకూడదని, బ్యాంకు ఖాతా వివరాలు, OTPలు, పాస్‌వర్డ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. అనుమానాస్పద కాల్స్, సందేశాలు వచ్చినప్పుడు వెంటనే అప్రమత్తం కావాలని చెప్పారు. సైబర్ నేరాలకు గురైన వారు ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని, అలాగే నేషనల్ సైబర్ క్రైం రిపోర్టు పోర్టల్ cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని వివరించారు. "సైబర్ భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేసి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక భాగస్వామిగా ఉండాలి" అని మధు మల్లేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## కొండబిట్రగుంట దేవస్థాన పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





**నెల్లూరు జిల్లా బ్యూరో /బోగోలు ( మనసులో మాట )మే 30:**

నెల్లూరు జిల్లా,బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి దేవస్థానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తూర్పు గాలిగోపురం, పడమర గాలి గోపురం, భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న మెట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల నాణ్యత, నిర్మాణ వేగం, భక్తులకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి వసతులు, రహదారి సౌకర్యాలు, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా ఈ ప్రాంతానికి గుర్తింపుగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, అవసరమైన నిధుల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చెందడం వల్ల జిల్లాలోని భక్తులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు కూడా మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్, శ్రీరామ్ మాలాద్రి కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు..

## పొగాకు విరమణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**తోటపల్లి గూడూరు మే 30(మనసులో మాట ):**



పొగాకు వినియోగం ద్వారా వచ్చే ప్రాణాంతక వ్యాధుల గురించి అవగాహనా కార్యక్రమాన్ని శరత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో శనివారం నిర్వహించారు. హోమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ సిసిఎస్పి నెల్లూరు ప్రాజెక్టు మరియు కోడూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో శరత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ లోని సిబ్బందికి మరియు వర్కర్స్ కు ప్రపంచ పొగాకు విరమణ దినోత్సవ సందర్భంగా వారికి పొగాకు సేవించడం ద్వారా వచ్చే ప్రాణాంతక వ్యాధులను గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సిసిఎస్ ప్రాజెక్ట్ మెడికల్ ఆఫీసర్ అవగాహన కల్పించారు .మరియు కోడూరు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హేనా గ్రేస్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను వినియోగించడం ద్వారా కలిగే దుష్పరిణామాలు గురించి హెచరీ కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సి సిబ్బంది సి హెచ్ ఓ రమేష్ , ఎం పి హెచ్ ఎస్ సతీష్, మరియు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సిద్ బృందం సిసిఎస్పి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మరియు డాక్టర్ దీప్తి వారి బృందం, మరియు శరత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ ఆర్ మేనేజర్ పాల్సన్ పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# జిల్లా గ్రామీణ విలేకరుల మొదటి రోజు పునశ్చరణ

**కడప, మనసులో మాట,మే,30,**

శిక్షణా తరగతులు శనివారం మధ్యాహ్న షెషన్ లో పాత్రికేయులకు భాషా వినియోగంపై సీనియర్ పాత్రికేయులు, శిక్షకులు రాఘవ శర్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన.. జర్నలిజంలో భాష ప్రాధాన్యంపై విస్తృతంగా వివరిస్తూ, ఆధునిక తెలుగు భాష, వ్యవహారిక భాష, గ్రాంధిక భాషల మధ్య ఉన్న తేడాలు మరియు వాటి వినియోగ విధానాలను పాత్రికేయులకు వివరించారు. భాష కాలానుగుణంగా మారుతూ ప్రజల నిత్యజీవితంలో సులభంగా వినియోగంలోకి వచ్చినప్పుడు అది వ్యవహారిక భాషగా రూపాంతరం చెందుతుందని ఆయన తెలిపారు. ప్రజలు మాట్లాడే భాష, వారి ఆలోచనలు, జీవన విధానాలు, సామాజిక పరిస్థితులు భాషా రూపాన్ని ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. జర్నలిజంలో పాఠకులకు సందేశం స్పష్టంగా చేరడం ప్రధాన లక్ష్యమని, అందుకే వార్తా రచనలో క్లిష్టమైన పదజాలం కంటే సరళమైన, సూటిగా అర్థమయ్యే పదాలను ఉపయోగించాలని సూచించారు. వార్తల్లో అనవసరమైన అలంకార పదాలు, పొడవైన వాక్యాలు, అధిక గ్రాంధిక పదజాలం వాడకం పాఠకుడికి భారంగా మారుతుందని చెప్పారు. ఒక వార్తను చదివిన వెంటనే పాఠకుడు దాని భావాన్ని అర్థం చేసుకునేలా భాష ఉండాలని పేర్కొన్నారు. ప్రజల భాషలోనే వార్త రాస్తే అది మరింత ప్రభావవంతంగా ఉంటుందని వివరించారు. భాషా పరిణామ క్రమాన్ని వివరిస్తూ కడప జిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు తెలుగు భాషకు చేసిన సేవలను గుర్తుచేశారు. 16వ శతాబ్దానికి చెందిన పెద్దతిరుమలాచార్యులు, తాళ్లపాక అన్నమాచార్యులు తమ రచనల ద్వారా భక్తి సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. వారి కీర్తనల్లో కనిపించే సరళమైన భాష ప్రజలతో నేరుగా అనుసంధానం ఏర్పరిచిందన్నారు. అలాగే పుట్టపర్తి నారాయణాచార్యులు, గజ్జల మల్లారెడ్డి, కేతు విశ్వనాథరెడ్డి వంటి రచయితలు తెలుగు భాషకు ప్రత్యేకమైన శైలిని అందించారని చెప్పారు. ముఖ్యంగా కేతు విశ్వనాథరెడ్డి రచనల్లో రాయలసీమ మాండలిక భాషకు విశిష్ట స్థానం కల్పించడం ద్వారా ప్రాంతీయ భాషా సంపదను సాహిత్యంలో నిలబెట్టారని వివరించారు. రచయితలు తమ ప్రాంతీయ సంస్కృతి, జీవన విధానాలను భాష ద్వారా ఎలా ప్రతిబింబించారో ఉదాహరణలతో వివరించారు. ప్రస్తుత సమాజంలో పత్రికలు కేవలం వార్తలను అందించే సాధనాలు మాత్రమే కాకుండా నిరంతర విద్యా కేంద్రాలుగా పనిచేస్తున్నాయని రాఘవ శర్మ పేర్కొన్నారు. ప్రజలు ప్రతిరోజూ చదివే పత్రికల ద్వారానే కొత్త పదాలు, కొత్త భావనలు, భాషా వినియోగ పద్ధతులను నేర్చుకుంటారని చెప్పారు. అందువల్ల భాషను సంరక్షించడం, అభివృద్ధి చేయడం, కొత్త తరాలకు చేరవేయడంలో పాత్రికేయుల బాధ్యత ఎంతో కీలకమన్నారు. మాండలిక పదాల వినియోగంపై మాట్లాడుతూ, ప్రాంతీయ భాషా వైవిధ్యం తెలుగు భాషకు సంపద అని పేర్కొన్నారు. అయితే వార్తా రచనలో మాండలిక పదాలను ఉపయోగించినప్పుడు వాటి అర్థం అందరికీ సులభంగా అర్థమయ్యేలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్థానికతను కాపాడుతూ, పాఠకుడికి స్పష్టతను అందించడం పాత్రికేయుడి నైపుణ్యమని తెలిపారు. తెలుగు వ్యాకరణంపై అవగాహన ప్రతి పాత్రికేయుడికి తప్పనిసరి అని



చెప్పారు. వాక్య నిర్మాణం, విరామ చిహ్నాల వినియోగం, పదాల సరైన రూపాలు, సంధులు, సమాసాలు వంటి అంశాలపై పట్టు ఉంటే వార్త మరింత నాణ్యంగా తయారవుతుందని వివరించారు. భాషా స్థిరత్వం కోసం ప్రమాణ భాషను పాటించడంతో పాటు కాలానుగుణ మార్పులను కూడా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా భాష అనేది పాత్రికేయుడి ప్రధాన ఆయుధమని, సరైన పదప్రయోగం, స్పష్టమైన భావవ్యక్తీకరణ, వ్యాకరణ బద్ధమైన రచన, పాఠకుడికి చేరువైన శైలి ఉంటేనే మంచి జర్నలిస్టుగా ఎదగగలరని రాఘవ శర్మ సూచించారు. భాషను ప్రేమిస్తూ, నిరంతరం చదువుతూ, రచనలో మెరుగులు దిద్దుకుంటూ ఉంటే జర్నలిజం రంగంలో విశిష్ట స్థానం సంపాదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# బాలికల గురుకులంలో దోమల నివారణ



**ముత్తుకూరు మే 30(మనసులో మాట):**

మండల కేంద్రంలోనిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికలజూనియర్ కళాశాలలో దోమల నివారణ కోసం ఎ. సి.ఎమ్.5% అనే దోమల నివారణ మందును శనివారం ఫోకల్ స్ప్రేయింగ్ ద్వారా పిచికారీ చేయడం జరిగింది . జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా మలేరియా అధికారి సింహాచలం సూచనలతో సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. వేసవి సెలవులు ముగింపు సమయంలో దోమకాటు నుంచి హాస్టల్ విద్యార్థులకు రక్షణ కల్పించే సంకల్పంతో జిల్లాలోని అన్ని వసతి గృహాలలో ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికెన్ గున్యా,, మలేరియా, వంటి ప్రమాధకర కీటక జనిత వ్యాదుల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని కోరారు. రానున్న వర్షాకాలంలో ఇండ్ల మధ్య నీటి నిల్వలు లేకుండ చూసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుజాత హెల్త్ సూపర్వైజర్ మార్క్, ఆరోగ్య సహాయకులు బూదూరు బాలకృష్ణ, ఏఎన్ఎంలు శేషు బాయ్, పెంచలమ్మ ఆశా కార్యకర్తలు ఇందిరావతి, కుమారి, మస్తానమ్మ,సుజాత, పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ




**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 30 :**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం"సందర్భంగా ఈరోజు ఉదయంతిరుపతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడమైనది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ V బాల కృష్ణ నాయక్ గారు జండా ఊపి ప్రారంభించారు. పొగాకువ్యతిరేక నినాదాలతో ర్యాలీ నిర్వహించి శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల కూడలి వద్ద మానవహారం నిర్మించి విద్యార్థినులు, సిబ్బంది మరియు జిల్లా అధికారులతో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పొగాకు నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల నోటి క్యాన్సరు ,ఊపిరితిత్తుల క్యాన్సర్ తో పాటు ఇతర ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కావున ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు సేవించే వారికే కాకుండా వారి చుట్టూ ఉన్నవారు కూడా పరోక్ష ధూమపానం వల్ల క్యాన్సర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు గురి అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. పొగాకు అలవాటు ఉన్నవారు వెంటనే ఆ వ్యసనం నుండి విముక్తి పొందేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్ , డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, , స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్, డిప్యూటీ డెమో బల రామరాజు, జిల్లా ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బంది, రత్నాకర్, మోహన్ బాబు,మలేరియా సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు,( మగ, ఆడ), ఎన్ సి డి విభాగం సిబ్బంది, పోలీస్ శాఖకు చెందిన ఈగల్ టీం సభ్యులు, శ్రీ పద్మావతమ్మ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.